విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



స్వర్ణ పతకాలతో అదాని స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు కోయంబత్తూర్‌లో జరిగిన సీబీఎస్ఈ జోనల్ లెవెల్ తైక్వాండు పోటీలలో తమ సైనిక్ స్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఏ. అశ్విన్‌శ్ అండర్ -14(61కేజీ) విభాగంలో రజత పతకం సాధించడంతో పాటుగా జాతీయ స్థాయి పోటీలకు సెలెక్ట్ అయ్యాడని, ఇక అండర్ -14(44కేజీ) విభాగంలో అదే తరగతికి చెందిన లాస్య ప్రియ కాంస్య పతకం సాధించిందని ప్రిన్సిపాల్ సిరియాల సత్యనారాయణ తెలియజేశారు. దానితో పాటుగా అక్టోబర్ 21,22వ తేదీలలో తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ -14(44కేజీ) తైక్వాండ్ పోటీలలో 8వ తరగతి కి చెందిన ప్రణయ్ 7 వ తరగతికి చెందిన లాస్య ప్రియ బంగారు పతకాలు సాదించరని అలాగే అండర్ -14(61కేజీ) విభాగం లో 7 వ తరగతికి చెందిన అశ్విన్‌శ్ బంగారు పతకం సాధించగా, అదే తరగతికి చెందిన శ్రీరాం కాంశ్యపతకం సాధించారని తెలియ జేశారు. ఇక ఇటీవల నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ లో ఒకటవ తరగతి కి చెందిన విద్యార్థిని పోష్య బంగారు పతకం సాధించి స్టేట్ లెవల్‌కు సెలెక్ట్ కావడంపై ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదాని వరల్డ్ స్కూల్ విద్యతో పాటుగా క్రీడలను కూడా ప్రోత్సహిస్తుంది అని తెలియజేశారు.. అలాగే తైక్వాండు శిక్షణ ఇచ్చిన పాఠశాల కోచ్ పావనిని ప్రసంశించారు. పాఠశాలఉపాధ్యాయబృందంసిబ్బంది విద్యార్థులను అబినందించారు.

టిడిపి నేతల కనుసనల్లోనే సైదాపురంలో అక్రమ మైనింగ్.?

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సైదాపురం మండలం లో అక్రమ మైనింగ్ పై గత నాలుగు రోజుల నుంచి పలు పత్రికల్లో వైసిపి ప్రభుత్వంపై వచ్చిన కథనాలను ఖండించిన నెల్లూరు నగర్ శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ సైదాపురంలో అక్రమ మైనింగ్ చేస్తున్నది టిడిపి నాయకులే దీనిపై నేను ఎక్కడైనా చర్చకుసిద్ధం అక్రమ మైనింగ్ జరుగుతుంది సగం పైగా టిడిపి సర్పంచులున్నటువంటి గ్రామాలే.ఒకరిద్దరూ వైసీపీ నేతలు ఉంటే ఉండవచ్చు. గత ఆరు నెలల నుంచి ఈ అక్రమాలు అధికమయ్యాయి..రామ్ కుమార్ రెడ్డిమంచితనాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది ఇక్కడ నుంచి కూడా వెళ్ళిటిడిపి నాయకులతో అక్రమ మైనింగ్ చేస్తున్నారు.అక్రమ మైనింగ్ కి టిడిపి నాయకులుకి రాపూర్ సిఐ స్థానిక ఎమ్మార్వో పూర్తిగా సహకరిస్తున్నారు దీనిపై పూర్తి ఆధారాలతో రెండు రోజుల్లో సీఎం గారిని కూడా కలుస్తున్నానుఅత్యధికంగా జోగిపల్లి మండలం జయలక్ష్మి మైనింగ్‌లో జరుగుతున్న అక్రమ మైనింగ్ చేస్తున్నది టిడిపికి చెందిన నాగేశ్వర రావుఅనే వ్యక్తి మైన్స్‌లో10సంవత్సరాలక్రితమే లైసెన్స్ అయిపోయిన కూడా మెటీరియల్ తరలిస్తున్నారు. నానియోజకవర్గ కాకపోయినా సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా నెల్లూరు జిల్లాలో భాగంగాబట్టి దీనిపై పార్టీకి చెడ్డపేరు రాకూడదు కాబట్టి కచ్చితంగా నేను దీనిపైన నిలబడి ఉంటాను.రాపూర్ సిఐ స్థానిక ఎమ్మార్వో అక్రమ మైనింగ్ చేస్తున్నటువంటివారికి పూర్తి సహాయ సహకారాలుఅందిస్తున్నారు అని మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

టీడీపీ ఆధ్వర్యంలో జగనాసుర దహనం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జగనాసుర దహనం కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని గుర్రంవారి పాలెంలో నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సైకో పోవాలి అని రాసి ఉన్న కాపీలను దహనం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబును అరెస్టు చేస్తే కనీసం నిరసన తెలిపే అవకాశం ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, వార్డు నాయకులు గుర్రం మల్లికార్జున, పూనాటి మాధవరావు, మల్లికార్జున, శ్రీకాంత్, తలపనేని నవీన్, గుర్రం మధుబాబు, పూనాటి సుబ్బారావు, గుర్రం నరసింహారావు, గుర్రం మనోహర్, పార్టీ నాయకులు షేక్ సలాం, ముచ్చు వేణు, గొంది నర్సింగరావు, భవనాసి వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీను, కోటపూరి శ్రీను, మంగపాటి శ్రీను, షేక్ మున్నా, ముప్పవరపు వేణు, పులి నాగరాజు, దివి శ్రీధర్, కంసాని మయూరి, మచ్చా మనోహర్, షేక్ నాగూర్, మమ్ముషా, మల్లవరపు మాల్యాద్రి, మల్లవరపు శేషయ్య ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

దేశం కోసం, ధర్మం కోసం విజయదశమి వేడుకలు

విశాలాంధ్ర- మనుబోలు: విజయదశమి ఆయుధపూజ సందర్భంగా బిజెపి జిల్లా నేత బోలా శీను మంగళవారం తమ స్వగృహంలో ఆయుధ పూజా కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ విజయదశమి దసరా శుభాకాంక్షలు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగ జరుపుకుంటామన్నారు. ఈ సంవత్సరం ప్రజలందరూ వారి రంగాలలో విజయం సాధించి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గ అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

గడపగడపకు మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర నెల్లూరు టౌన్: నెల్లూరు నగరంలో మాజీమంత్రి, నగర టీడీపీ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ గడపగడపకూవెళ్తున్నారు.క్షేత్రస్థాయిలోపర్యటనలను ఇటీవల ముమ్మరం చేసిన ఆయన నారాయణ.ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను అప్యాయంగా పలకరిస్తున్నారు. ఇందులో భాగం గా 4వ డివిజన్‌లో మాజీ మంత్రి నారాయణ,నగర అధ్య క్షుడు మామిడాల మధుతో పర్యటించరు.. ఆయనకు స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. శాలువాలు,పూలమాలలతో సత్కరించి డివిజన్ పర్యటనకు ఆహ్వానించారు. మహిళలు కర్పూర హారతులు అందించి స్వాగతించారు. ఈ సందర్భం గా ఇంటింటికీ వెళ్ళిన నారాయణ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే పెండింగ్ పనులను పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా నగరవాసులకు ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

చైతన్య ప్రచార రథాన్ని ప్రారంభించిన కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు టీడీపీ దివ్యాంగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు చేపట్టిన చైతన్య ప్రచార రథాన్ని తెలుగుదేశం నాయకుడు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ముసునూరులోని కృష్ణారెడ్డి నివాసం వద్ద చైతన్య రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మండవ వెంకట్రావుకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండవ వెంకట్రావు ఈ రోజున మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు చైతన్య ప్రచార రథాన్ని ఏర్పాటు చేసి, చంద్రబాబు నాయుడు కోసం, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం మంచి కార్యక్రమం చేపట్టారన్నారు. రాష్ట్ర ప్రజలు ఇకనైనా మంచి నిర్ణయం తీసుకొని టిడిపిని గెలిపించాలని కోరారు.

ప్రమాదంలోని గురుకుల పాఠశాలను కాపాడాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :ఆటోనగర్ లోని మైనారిటీ గురుకుల పాఠశాల భవనం కూలిపోయే ప్రమాదం ఉందని, కలెక్టరేట్ ఎదుట పలు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. సిపిఐ, ముస్లిం ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్, ఎస్ డిపిఐ, ఇన్సాఫ్, ఏపీ రైతు సంఘం, ఆవాజ్, పలు రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని, నూతన భవనం త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులను తరలించాలని నాయకులు నినాదాలతో హోరెత్తించారు. తొలుత స్థానిక కోటమిట్ట షాదీ మంజిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ స్థానిక ఆటోనగర్ లోని మైనారిటీ గురుకుల పాఠశాల ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించారన్నారు. ఆ భవనంలోనే విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారన్నారు. ఆ భవనం కాలం చెల్లడంతో, కూలేందుకు సిద్ధంగా ఉందన్నారు. పురాతనమైన ఆ గురుకుల పాఠశాల భవనం కూలే ప్రమాదం ఉందని తెలిపారు. అనుకోని ప్రమాదం జరిగితే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన మైనారిటీ పాఠశాల భవన నిర్మాణం చేపట్టే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. జియా ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గని మాట్లాడుతూ అక్కచెరువుపాడు వద్ద నిర్మిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల భవన నిర్మాణంలో మౌలిక వసతులు లేవని ఆరోపించారు. తక్షణమే ఆ భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి, మౌలిక వస్తున్న ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ముస్లిం ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జియా, ఎస్ డిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గని, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ షాన్ వాజ్, జిల్లా నాయకులు మున్నా, మౌలానా అబ్దుల్ అజీజ్, ఆవాజ్ నగర అధ్యక్షులు ఫయాజ్, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు అజీజ్, ఎస్ డి పి ఐ నాయకులు రఫీ, ముత్యాలు, లతీఫ్ అహ్మద్, షాజహాన్, గౌస్, గయాజ్, మున్వర్ పాల్గొన్నారు.

మానసా దేవి ఆలయంలో వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - వరికుంటపాడు : మండలంలోని తూర్పు రొంపి దొడ్ల లో వెలసి ఉన్న శ్రీ మానసా దేవి ఆలయంలో దసరా నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులు 9 అమ్మవార్ల అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి చివరి రోజైన మంగళవారం భక్తులకు మానసా దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం నుంచి ప్రత్యేక హోమాలు, కుంకుమ పూజ ,శమీ వృక్ష పూజ ,పల్లకి సేవ లు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు, దేవస్థాన నిర్వాహకులైన చల్లా వంశస్థులు తెలిపారు. మధ్యాహ్నం భక్తులందరికీ ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి చైర్మన్ చల్లా తిరుపతయ్య, పాలక మండల సభ్యు లు, చల్లా వంశస్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి దేవికి పూజలు

వైభవంగా గ్రామోత్సవం..అన్నదాన కార్యక్రమం
అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున ఏఎస్ పేట కృష్ణ మందిరంలో కలిసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించారు. ఉభయ దాతలు సింగంశెట్టి రాజగోపాల్ శెట్టి కుమారుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రసాద్ స్వామి అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరింపజేశారు. పూజల అనంతరం ఆర్యవైశ్య సంఘం యూత్ నాయకులు ఆధ్వర్యంలో పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

శ్రీ బాల చౌడేశ్వరి ఆలయంలో..

ఏ ఎస్ పేట బీసీ కాలనీ వద్ద ఉన్న బాల చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా ప్రత్యేక పూజలు చేశారు. ఆ ప్రాంతంలోని మహిళలు ఒక టీముగా ఏర్పడి ప్రత్యేక కోలాటం భజనలు నిర్వహించారు. భక్తులను భజనలు ఆ కట్టుకున్నాయి. అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. తొగట వీర క్షత్రియ యువకులు అమ్మవారి ఎదుట కత్తులతో సాంప్రదాయబద్ధంగా సేవ చేశారు.

వ్యాపారులకు నిరాశ మిగిల్చిన దసరా..!

విశాలాంధ్ర-ముత్తుకూరు : దసరా పండుగ వ్యాపారులకు, కార్మికులకు నిరాశ మిగిల్చిందని చిరు వ్యాపారులు, కార్మికులు వాపోతున్నారు. దసరా పండుగ అంటేనే వ్యాపారులకు, కార్మికులకు, వాహనాల యజమానులకు, రైతన్నలకు ఎంతో సంబరంగా చేసుకునే పండుగగా దసరా పండుగ వస్తుంది. అయితే ఈయదాది ఉద్యోగులకు, ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలు అమలు కాకపోవడంతో ఈ ఏడాది దసరా పండుగను తక్కువ మంది ఉద్యోగులు కార్మికులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. దసరా పండుగ వస్తుందంటే ప్రధానంగా సీజనల్ వ్యాపారం చేసే వ్యాపారస్తులకు సంబరంగా ఉంటుంది. బూడిద గుమ్మడికాయలు, అరటి పిలకలు, మామిడి ఆకులు,, పూలమాలలు, పండ్ల వ్యాపారులు ఈ పండుగకు అప్పులు చేసి,అధిక ధరలు ఇచ్చి మరి కొనుగోలు చేసి దసరా పండుగ రోజున పండుగ సామగ్రి కింద రోడ్ల వెంబడి ఏర్పాటు చేశారు. అయితే అధిక ధరలు, కార్మికులకు ఉద్యోగులకు సక్రమంగా పెరిగిన జీతాలు రాక, రైతులు సీజన్ ప్రారంభమైన నేటికీ నారుమళ్లు పోయకపోవడంతో దసరా పండుగ చేసుకునేందుకు అనేకమంది ఆసక్తి కనబడలేదు. దీంతో తెచ్చినటువంటి పూజా సామాగ్రి రోడ్ల వెంబడి కుప్పలు కుప్పలుగా నిలిచిపోయాయి. తెచ్చిన సామాగ్రి చెడిపోతుందని తెలిసి వాటిని తీసుకొని వెళ్లి భద్రపరిచే పరిస్థితి కూడా లేకపోవడంతో వ్యాపారులు మిగిలిన సామగ్రిని రోడ్లపై వదిలేసి వెళ్లారు. దీంతో దసరా పండుగ సంబరాలు మండలంలో పెద్దగా కనిపించలేదు.

పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా పోలీసు కార్యాలయములో ఘనంగా విజయదశమి వేడుకలు నిర్వహించిన జిల్లా యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి, మొదట క్యాంప్ కార్యాలయం, ఎస్‌బి, అనంతరం పురాతన, నూతన జిల్లా పోలీసు కార్యాలయం, తదుపరి మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు కుటుంబ సమేతంగా ఆయుధపూజ నిర్వహించి పోలీసు ఆయుధాలకు పోలీసు వాహనాలకు ఘనంగా పూజలు నిర్వహణ.ఆయుధ పూజ పురాతన కాలము నుండి అనాదిగా ఆచరిస్తున్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అది చెడు పై విజయానికి నాందిగా విజయదశమి నిర్వహించుకుంటాము.ప్రతి ఒక్కరూ వారి యొక్క కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ప్రజలుపోలీసు అధికారులు,సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపిన యస్.పి. ఘనముగా పూజలను నిర్వహించి, పోలీసు సిబ్బంది, అధికారులందరికీ తీర్ధ ప్రసాదాలు అందజేత.సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీసు కార్యాలయంలోనే విజయ దశమి రోజున క్యాంటిన్ను ప్రారంభించిన యస్పి.జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటుచేసిదేవాలయాలకు దర్శనం నిమిత్తం వచ్చే భక్తులు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అలాగే భక్తులుతప్పకుండా పోలీసు వారికిసహకరించాలనిఎస్పీసూచించారు.

చిన్నారులకు ఎమ్మెల్యే మేకపాటి చేయూత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆత్మకూరు నియోజకవర్గం అనంత సాగరం మండలం మినగల్లు గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయి నాన మ్మ వద్ద ఉంటున్న ఇరువురు చిన్నారులకు ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆర్థిక సహాయం అందచేశారు. మిన గల్లు గ్రామ ఎస్సీ కాలనికి చెందిన సూరిపోగు వెంకటేష్ వెంకట రత్నమ్మలు గత కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. వీరి ఇద్దరు చిన్నారులు అనుశ్రీ, వర్ధన్ లు తల్లిదండ్రులను కోల్పోయి వాళ్ల నాన్నమ్మ సూరిపోగు ఆదిలక్ష్మి దగ్గర ఉంటున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల పరిస్థితిని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళవారం నెల్లూరు క్యాంపు కార్యాలయంలో ఆ చిన్నారులకు రూ.40వేలు ఆర్థిక సహాయం అందచేసి చెక్కును వారి నాన్నమ్మకు అందచేసి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్



విశాలాంధ్ర-జలదంకి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఆధార్ కార్డు నెంబర్ మీద ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడుతుందని శ్రీ మాలకొండ స్వామి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ రెడ్డి ప్రోప్రైటర్ పులిగుంట మహేష్ రెడ్డి తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని అర్హులైన స్త్రీలు ఈ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చునన్నారు. 9493308094 నంబర్కు ఆధార్ కార్డు వాట్సాప్ చేయడం ద్వారా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చన్నారు. లేదా జలదంకిలోని మాలకొండ స్వామి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నెంబర్ 9493308094 కు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఉచిత రాయితీలు వర్తించబడతాయన్నారు.

జనసేన పార్టీ జెండా అవిష్కరణ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవ పాడు లోని స్థానిక అంబేద్కర్ బొమ్మ ఎదురుగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండాను జనసేన మండల బాధ్యులు మాబాష సర్, అయ్యప్ప అధ్యక్షతన అవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ భాద్యులు మాబాష సర్ మాట్లాడుతూ గత మొప్పై సంవత్సరాలుగా చిరంజీవి పై ఉన్న అభిమానంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించామన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగించి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సోషల్ మీడియా భాద్యులు వక్కలగడ్డ అయ్యప్ప,గుడ్లూరు, లింగసముద్రం, కందుకూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అమ్మవారి సేవలో పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభ వంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో రాజరాజేశ్వరి అమ్మవారిని మాజీ మంత్రి పొంగూరు నారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నారాయ ణకు ఆలయ మర్యాదలతో నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అంకమ్మ తల్లి గ్రామోత్సవం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం లో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని ఆఖరి రోజు విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారి గ్రామోత్సవం బొల్లావులు, మేళ తాళాలు తప్పెట్లు బాణసంచాపేల్చుడు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వైభవం గా నిర్వహించారు ఈ సందర్భంగా అశేష భక్తులు పోటెత్తారు. తల్లి గ్రామోత్సవం తిలకించారు అనంతరం విశేష పూజలు నిర్వహించారు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అంకమ్మ తల్లి పొంగళ్ళు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

నారా భువనేశ్వరి తో కలిసి శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తో కలిసి మంగళవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ వేద పండితులు తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ మాట్లాడుతూ మా నాయకుడు చంద్రబాబు నాయుడుని కక్షపూరితంగా అక్రమంగా అరెస్టు చేసినందుకుగాను నిజం గెలవాలి అనే కార్యక్రమం నారా భువనేశ్వరి చేపట్టిన సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకోవడానికి తిరుమల కు వచ్చామని ఎమ్మెల్సీ శ్రీకాంత్ తెలిపారు. చంద్రబాబు నాయుడుకు వస్తున్న జనాదరణను చూసి ఓటమికాయమని తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయించారని, ఎప్పటికైనా నిజం గెలుస్తుందని చంద్రబాబు నాయుడు తిరిగి జైలు నుంచి కడిగిన ముత్యంలా వస్తారని శ్రీకాంత్ అన్నారు. నారా భువనేశ్వరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి సన్నిధిలో మాజీ మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు స్టోన్‌హౌస్ పేటలోని శ్రీ వాసవి మాత కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదో డివిజన్‌లోని కోదండరామపురం శ్రీ మహాలక్ష్మి ఆలయం, అదే విధంగా బాబుగిరిజన కాలనీలోని శ్రీ మహాలక్ష్మి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా టీడీపీ శ్రేణులు ఆయనకి స్వాగతం పలికారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలతో రాష్ట్రం, ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. న్యాయ స్థానాల మీద నమ్మకం ఉందని...త్వరలోనే నిజాయితీగా చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాళ్లపాక రమేష్‌రెడ్డి, ఆరో డివిజన్ నాయకులు ప్రవీణ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం

విశాలాంధ్ర - కావలి: పేద, మధ్యతరగతి మహిళల జీవనోపాధి కి సహకరించేలా విజయ దశమి నాడు ప్రవాస భారతీయులు మింది శ్రీనివాస్ సహకారంతో శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 39వ వార్డు లో మహిళలకు కుట్టు శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా సి. ఓ. అరుణకుమారి విచ్చేశారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు జీవనాధారం కల్పించడంలో టైలరింగ్ మిషన్లు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. ఎటువంటి అవమానాలకు గురి కాకుండా స్వయంకృషితో ఎవరి పాటికి వారు స్వతంత్రంగా జీవించడంలో సహకరించే కుట్టు శిక్షణ కీలకమైందన్నారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సేవలు తప్పనిసరిగా దైవ కృపకు పాత్రులను చేస్తుందని, మహిళల సంక్షేమం కోసం శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. 1000 మందికి పైగా ఉచితంగా శిక్షణ ఇచ్చి అరులైన పేదవారికి పలు సంస్థల సహకారంతో కుట్టుమిషన్లు అందించిన పొన్నగంటి మాధవికి ఈ సందర్భంగా అరుణ కుమారి, ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

దళితులు రాజ్యాధికారం వైపు అడుగులు వెయ్యాలి

- అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ మురళి

విశాలాంధ్ర - కావలి: దళితులందరు ఏకం కావాలని, విద్యా అవకాశాలని అందిపుచ్చుకోవాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలని, ఆ దిశగా పయనిస్తూ రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ పట్టెడ మురళి కోరారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కావలి డివిజన్ అంబేద్కర్ ఇండియా మిషన్ సమావేశం జిల్లా కో కన్వీనర్ కట్టిపల్లి సింహాద్రి రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టెడ మురళి మాట్లాడుతూ మన వాడ, మన పంచాయితీ, మన పాలన అనే ఆశయ సాధనతో అంబేద్కర్ ఇండియా మిషన్ పనిచేస్తుందని తెలిపారు. కావలి డివిజన్ నూతన కన్వీనర్ గా బత్తుల రవిచంద్ర ను నియమిస్తున్నామని జిల్లా కో కన్వీనర్ కట్టిపల్లి సింహాద్రి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ యాక్షన్ కమిటి మెంబర్ టి కృష్ణ, జిల్లా కమిటీ బాధ్యులు ఉక్కాల శ్రీనివాసులు, ఆత్మకూరు డివిజన్ కన్వీనర్ జూగుంట కొండయ్య, ఎఐఎం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన "జగనాసుర దహనం" కార్యక్రమాన్ని సోమవారం రాత్రి కావలి పట్టణ టీడీపీ శ్రేణులు చేపట్టారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడును నెల్లూరులోని వారి స్వగృహంలో నిర్బంధించడంతో వారి ఆదేశాల మేరకు కావలి పట్టణంలో పార్టీ నేతల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్దకు పోలీసులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. దహనాన్ని అడ్డుకొని, పేపర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు "అక్రమ అరెస్టు చేసిన బాబు ని వెంటనే విడుదల చేయాలి". "సైకో పోవాలి సైకిల్ రావాలి" అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా పట్టణంలో పలుచోట్ల "జగనాసుర దహనం" కార్యక్రమాన్ని శాంతియుతంగా పార్టీ శ్రేణులు, ప్రజలు నిర్వహించారు.

లిఖితను పరామర్శించిన రాజ్యసభ సభ్యుడు

విశాలాంధ్ర - కావలి: సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర కుమార్తె లిఖిత అనారోగ్యంతో చెన్నైలోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు మంగళవారం అపోలో హాస్పిటల్ కు వెళ్లి లిఖితను పరామర్శించారు. లిఖితకు ఇస్తున్న వైద్యంపై అపోలో హాస్పిటల్స్ సౌత్ ఇండియా హెడ్ నవీన్ రెడ్డి తో చర్చించారు. సురేంద్ర కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: స్థానిక అంకమ్మ తల్లి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని నలుమూలల నుండి పలు దేవాలయాల నుండి ఊరేగింపుగా అమ్మగారి విగ్రహాలు అంకమ్మ తల్లి దేవస్థానం వద్ద కు చేరుకున్నాయి. పలువేషధారణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కమిటీ వారి నిర్వహించారు.

వైసీపీ పాలనలో భారీ కుంభకోణాలు- టీడీపీ నేతల విమర్శ

వెంకటగిరి నియోజకవర్గంలో వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ఖనిజాన్ని లేపేస్తున్న వైసీపీనేతలు

సర్వేపల్లిలో మంత్రికాకాణి పర్యవేక్షణలో పీఓటీయాక్టు దుర్వినియోగం

క్వార్ట్జ్ దోపిడీలో వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు వైసీపీ నేతలతో కలిసి పర్యటించేందుకు మేం సిద్ధం. తేదీ నిర్ణయించండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైసీపీ పాలనలో అధికార దుర్వినియోగంతో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని టీడీపీ నేతలు విమర్శించారు.నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, బీద రవిచంద్ర ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఇప్పటికే కొనసాగుతున్న అక్రమాలు, దోపిడీలు కాకుండా మరో రెండు భారీ స్కామ్ లకు వైసీపీ నేతలు తెరలేపారు. ఎన్నికలు వచ్చే లోపు వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకోవడమే లక్ష్యంగాపెట్టుకున్నారు.

క్వార్ట్జ్ ఖనిజానికి చైనాతో పాటు ఇతర దేశాల్లోఅనూహ్యమైన డిమాండ్ పెరిగింది. సాధారణంగా టన్ను రూ.3 వేలు నుంచి రూ.4 వేలు లోపు పలికే క్వార్ట్జ్ ఇప్పుడు రూ.20 వేల నుంచి రూ.25 వేలకు చేరిందన్నారు. జిల్లాలోని సైదాపురం,రాపూరు,వెంకటగిరి ప్రాంతాల్లో లభించే క్వార్ట్జ్ ఖనిజంపై వైసీపీ పెద్దల కన్ను పడిందిమైనింగ్ చట్టాలు సీఎం జగన్ రెడ్డి కాళ్ల కింద పడి నలిగిపోతున్నాయన్నారు. వైసీపీ నేతల దోపిడీలో కొందరు అధికారులు కూడా భాగస్వాములైపోయారన్నారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, వెంకటగిరి ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఓ బృందంగా ఏర్పడి క్వార్ట్జ్‌ను దోచేస్తున్నారని ఆరోపించారు.తెలుగుదేశం పార్టీ వాళ్లు అక్రమంగా క్వార్ట్జ్ మైనింగ్ చేస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. వైసీపీప్రభుత్వంలో క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు తీసుకోవడమే తెలుగుదేశంపార్టీ వారికి కష్టమైపోతోంది..అలాంటిది అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సైదాపురం మండలంలో 26 క్వార్ట్జ్ మైన్లకు లీజు గడువు ముగిసింది. ఒక్క తుమ్మలతలుపూరు పంచాయతీలోనే రూ.400 కోట్ల విలువైన స్టాకును వైసీపీ నేతలు అక్రమంగా ఎత్తేస్తున్నారు పెరుమాళ్లపాడులో మరో 200 ఎకరాల మేత పోరంబోకు భూమితో పాటు అటవీ భూముల్లోనూ అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు సుమారు 150కి పైగా హిటాచీ-200 మిషన్లతో తవ్వకాలకు పాల్పడుతున్నారంటే ఎన్ని వేల కోట్లను దోచేసేందుకు స్కెచ్ వేశారో అర్థమవుతోందన్నారు.అటవీ భూములను సైతం వదిలిపెట్టకుండా క్వార్ట్జ్ ఖనిజం కోసం తవ్వేస్తున్నారు.100కి పైగా అక్రమంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి వేల టన్నుల క్వార్ట్జ్‌ను సరిహద్దులు దాటించేస్తున్నారు. ఇంత బరితెగించి దోచుకుంటూ టీడీపీ వారిపై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. నాలుగైదు జిల్లాల ఎన్నికల ఖర్చు కోసం క్వార్ట్జ్ దోపిడీ సంపాదనను వినియోగించే ప్లాన్ లో ఉన్నారని తెలుస్తోందిమంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జి అందరూ కలిసి ఒక తేదీ నిర్ణయించండి..మేం కూడా వస్తాం. అందరం కలిసి ఆ ప్రాంతంలో పర్యటిద్దాఎన్ని మైన్లకు లీజులున్నాయో, మైనింగ్ చట్టప్రకారం ఎన్ని మైన్లలో మైనింగ్ చేస్తున్నారో, ఎన్ని స్టాక్ పాయింట్లు నిబంధనల ప్రకారం ఉన్నాయో తేలుద్దామని సవాల్ విసిరారు.150కి పైగా మిషన్లు అక్రమంగా క్వార్ట్జ్ తవ్వకాలు జరుపుతుంటే మొక్కుబడిగా నాలుగైదు హిటాచీలను సైదాపురం పోలీస్ స్టేషన్ ఎదుట పెట్టి మమ అనిపిస్తున్నారు పోలీసు, మైనింగ్, అటవీ, రెవెన్యూ శాఖల యంత్రాంగంతో పాటు కలెక్టర్, ఎస్పీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్తగా ఆమోదించిన పీఓటీ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ పర్స్ ల్యాండ్ అసైన్మెంట్)యాక్టును దుర్వినియోగం చేసి మరో భారీ కుంభకోణానికి తెరలేపారన్నారు. 20 ఏళ్ల క్రితం ప్రభుత్వ భూములకు సీజేఎఫ్ఎస్, డీకేటీ, అసైన్మెంట్ పట్టాలు పొందిన లబ్ధిదారులకు యాజమాన్య హక్కులు కల్పించడం ఈ చట్టం ఉద్దేశం అయితే ఈ చట్టాన్నిదుర్వినియోగం చేసి లక్షల ఎకరాలను, ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలో వేలాది ఎకరాలను అన్యాక్రాంతం చేసేందుకు భారీ స్కామ్ కు తెరలేపారన్నారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఆధారాలతో సహా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ నేతల దోపిడీకి సహకరిస్తున్న అధికారులు ఇబ్బంది పడక తప్పదు అని టీడీపీ నేతలు హెచ్చరించారు.

గిరిజన కాలనీలో అగ్నిప్రమాదం.. సర్పంచు తక్షణ సాయం

విశాలాంధ్ర-జలదంకి : కేశవరం పంచాయతీ తిమ్మసముద్రం గ్రామ అంబేద్కర్ గిరిజన కాలనీలో ప్రమాదవశాత్తుగా మంటలు చెలరేగింది. తలపల దుర్గా ప్రసాద్- స్వాతి లకి చెందిన రేకుల షెడ్డు, పూరి గుడిసె తగలబడి సర్వం కోల్పోయారు.ఈ అగ్ని ప్రమాదంలో 50 వేల రూపాయల నగదు, వడ్డీ కి పశువులు కొనుక్కోవడానికి తెచ్చుకున్న నగదుతో పాటు పల్సర్ బైక్,టీవీ, మంచాలు అగ్నికి ఆహుతి అయ్యి కట్టు బట్టలతో బార్య బిడ్డలతో కుటుంబం వీధిన పడింది. విషయం కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడుకి మాజీ సర్పంచ్ పొట్లూరి మాల్యాద్రి సమాచారం తెలుపగా, ప్రసాద్ నాయుడు వెంటనే కాలనీకి వెళ్లి బాధితులను పరామర్శించి, వారికి తక్షణ ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు అందజేశారు.పోలీస్, రెవెన్యూ, అధికారులతో సంప్రదించి, ఉదయగిరి వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మొబైల్ ఫోన్ ద్వారా తెలియజేయగా, బాధితులకు ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. పక్కా గృహం మంజూరు చేసి,ఆ కుటుం బాన్ని ఆదుకుంటామని రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

జగనాసురవదతోనే రాష్టానికి మేలు జరుగుతుంది

సైకో పోవాలని కరపత్రాలు రాసి దగ్ధం చేసిన కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మంచి మీద చెడు గెలవాలంటే జగన్ ను రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి నారాయణ సూచనల మేరకు గౌడ్ హాస్టల్ సెంటర్ లో కోటంరెడ్డి చేపట్టిన జగనాసుర దహనం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇంటి నుంచి బయటికి వచ్చి సైకో పోవాలి అని రాసిన పత్రాలను దహనం చేసారు.. జగన్ తీరుకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.. ఈ సందర్భంగా కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. చంద్రన్న రాజ్యం రావాలంటే సైకో జగన్ ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర ప్రయోజనాల గురించే ఆలోచిస్తూ ఉంటారని.. అలాంటి నాయకుడ్ని కుట్రపూరితంగా జైలులో పెట్టారని మండిపడ్డారు.. బాబు అరెస్ట్ మీద ప్రజల్లో ఇప్పటికే చర్చ మొదలైందని వెల్లడించిన ఆయన.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీ తో అధికారంలోకి రావడం ఖాయమని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేసారు. టీడీపీ.జనసేన పొత్తు రాష్టానికి మేలు చేస్తుందన్నారు.170 సీట్లుకచ్చితంగాగెలుస్తామనిఆయనస్పష్టంచేసారు.జగన్ పాలనకు త్వరలోనే చరమ గీతం పాడటం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.మాజీ మంత్రి అనిల్ సంస్కార హీనంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.. తాము కూడా కొడకల్లారా అని తిట్టగలమని.ఐతే తమకు సంస్కారం అడ్డు వస్తుందన్నారు.. తల పొగరు పట్టిన అనిల్ కి నాలుక కోసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాలా విజేత రెడ్డి, అంచురి శ్రీనివాసులు నాయుడు, జానకి, ఆకుల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.గౌడ్ హాస్టల్, బాలాజీ నగర్ లో సెంటర్ లో చేసిన నిరసనకు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.

27వ తేదీన అరుణాచలంయాత్ర స్పెషల్

ఆర్టీసీ డిపో మేనేజర్ కే.పెద్దన శెట్టి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరుపౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదర్శన కొరకు 27వ తేదీన సాయంత్రం 8 గంటలకు కందుకూరు నుంచిసూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ కే.పెద్దన శెట్టి తెలిపారు. టికెట్ ఒకరికి భోజనంతో కలుపుకొని రూ. 2600/ అని చెప్పారు. ఈ యాత్ర లో దర్శించు క్షేత్రములు కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, కంచి, తిరుత్తని తదితర పుణ్యక్షేత్రములను దర్శించుకొనవచ్చునని పేర్కొన్నారు. యాత్రికులు వివరాలు కొరకు 7382889870 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

వైసిపిఅరాచకాలు,దోపిడీలపై ఉధృత నిరసనలు

నియోజకవర్గాల వారీగా టీటీడీ సర్వసభ్య సమావేశాలలో నిర్ణయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశానికి మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రులు పొంగూరు నారాయణ,ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలన, భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహణ, నియోజకవర్గాల వారీగా సర్వసభ్య సమావేశాలు, జిల్లాలో నెలకొన్న సమస్యలు వాటి పై చేపట్టవలసిన ఆందోళన కార్యక్రమాలు, తదితర అంశాలు అజెండాగా సమావేశం సాగింది. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలయ్యాక ఓటర్ వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలని దొంగ ఓట్లకు తావు లేకుండా చూడాలని, నవంబర్ ఒకటో తేదీ నుంచి "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్నివిస్తృతంగానిర్వహించాలని, నెల్లూరు జిల్లాలో వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలు దోపిడీలపై ఆందోళనకార్యక్రమాలుచేపట్టాలనితీర్మానించారు. ఈ సమావేశంలో వెంకటగిరి, సూళ్లూరుపేటకావలి నియోజకవర్గాల ఇన్చార్జు కురుగొండ్ల రామకృష్ణ, నెలవెల సుబ్రహ్మణ్యం, మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ శాసన సభ్యులు పరసా వెంకట రత్నయ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి నారాయణకు అవోపా సన్మానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరం స్టోన్ హౌస్‌పేటలోని ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆవోపా నాయకులు, కమిటీ సభ్యులు నారాయణన్ని శాలువాలతో సత్కరించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. అవోపా సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్ లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి..ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విష్ణు దేవాలయంలో అన్నదానానికి వంట సామగ్రి వితరణ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు విష్ణు దేవాలయంలో ప్రతి మాసం ఏకాదశి రోజున జరుగుతున్న అన్నదానానికి వంట తయారు చేసేందుకు అవసమైన వంట సామగ్రి రూ.35000వేల విలువ కలిగిన విజయదశమి పర్వదినం సందర్భంగా దేవాలయ కమిటీకి భక్తులు అందజేశారు. అర్చకులు హనుమాచార్యులు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వాళ్లకు విజయదశమి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఏకాదశి పర్వదినము జరిగే అన్నదాన కార్యక్రమానికి వంట తయారు చేయడానికి అవసరమైన బస్ సామగ్రిని బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి జానకి దంపతులు 15 వేల రూపాయలు రిటైర్డ్ విఆర్ఓ ఉపేంద్ర 15 వేల రూపాయలు,డిమార్ట్ అధినేత ధనుంజయ రెడ్డి 5000 రూపాయలు మిగిలిన భక్తుల సహాయంతో సామగ్రిని అందజేయడం శుభపరిమాణం అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భక్తులకు దాతలకు అందరికీ దేవుడు ఆశీస్సులు మెండుగా ఉంటాయని అన్నారు.

ఆర్టీసి పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రదానం

విశాలాంధ్ర - కావలి: తన కుమార్తె సహస్ర జన్మదినం, విజయదశమి పురస్కరిం చుకుని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు డిపోలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న పొరుగుసేవల కార్మికులకు సోమవారం వస్త్రాలను దానం చేసారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కావలి డిపోలో 25 మంది పొరుగు సేవల కార్మికులు బస్టాండ్, గ్యారేజ్‌లను శుభ్రపరిచడం, బస్సులు కడగడం, తదితర పనులు చేస్తుంటారని, వారికి చీరలు, పంచలు, తువ్వాళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియం కుమారుడు వెంకట సాయి చరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యస్.కే. ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్‌పాల్గొన్నారు.

పెళ్లి ఖర్చులకు రూ.25 వేలు అందజేత

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు పొన్నూరు శేషగిరి కుమార్తె లక్ష్మి వివాహం మంగళవారం రాత్రి పాముూరులో జరుగనున్న నేపధ్యంలో పెండ్లి ఖర్చుల నిమిత్తం కొంతమంది ఆర్యవైశ్య ప్రముఖులు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు మంగళవారం స్థానిక ఏవీఎస్ కళ్యాణమండపం నందు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, తిరివీదిప్రసాద్, కనమర్లపూడి నారాయణ, మామిడి రామకృష్ణ, చీదెల కిషోర్ గుప్తా, పాదర్తి నాగరాజు, పొన్నూరు శ్రీనివాసులు, పబ్బతి వెంకట సత్యనారాయణ, గాదంశెట్టి మధుసూదన్ రావు, నల్లూరు రమేష్, పెట్టగాని రమేష్ బాబు, ఓరుగంటి రామకృష్ణ, ఓరుగంటి సురేష్ బాబు, దంతంశెట్టి సుబ్రహ్మణ్యం, ఏల్చూరి వెంకట రవి కుమార్, గొల్ల వెంకట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లి పునర్నిర్మాణానికి లక్ష విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు దాతలు సహకారం ఇంకను కొనసాగుతుంది. స్థానిక టి టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం.రవి కుమార్ దంపతులు దసరా నవరాత్రులు సందర్భంగా మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అంకమ్మ తల్లి ఆలయ అలివేటి మండపం నిర్మాణానికి రవికుమార్, ఆయన ధర్మపత్ని శివ కల్యాణి లక్ష రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా కందుకూరు ప్రాంతానికి చెప్పుకోదగ్గ అంకమ్మ తల్లి ఆలయంను అన్ని హంగులతో పునర్నిర్మించటం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

రూరల్ టీడిపి నేతల ఆధ్వర్యంలో జగనాసుర దహనం

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపులో భాగంగా "జగనాసుర దహనం" కార్యక్రమాన్ని కావలి రూరల్ మండల తెలుగుదేశం శ్రేణులు సోమవారం రాత్రి చేపట్టారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ని నెల్లూరులోని వారి స్వగృహం నందు నిర్బంధించడంతో వారి ఆదేశాల మేరకు తుమ్మలపెంట సెంటర్ నందు పార్టీ నేతల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీల పార్టీ నాయకులు, కార్యకర్తలు "అక్రమ అరెస్టు చేసిన బాబు ని వెంటనే విడుదల చేయాలి", "సైకో పోవాలి సైకిల్ రావాలి" అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా రూరల్ మండలంలో పలుచోట్ల "జగనాసుర దహనం" కార్యక్రమాన్ని నిర్వహించారు.